# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 49 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | సోమవారం | 19-5-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు..!

- క్వార్టర్‌కు రూ.20, ఫుల్ బాటిల్‌కు రూ.40 నేటి నుంచి అమల్లోకి

హైదరాబాద్ మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక్కో బీర్ బాటిల్‌పై రూ.30 పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మద్యం సరఫరా కోసం లిక్కర్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ధరల కమిటీ సిఫారసు, మద్యం కంపెనీల విజ్ఞప్తి మేరకు రేట్లను పెంచినట్టు భావిస్తున్నారు. విస్కీ, బ్రాందీ క్వార్టర్‌పై రూ.10, ఆఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున ధరలను పెంచింది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యూలర్ జారీ చేసింది.

-మిగతా 2 లో





## పాతబస్తీలో అగ్నిప్రమాదం

### ఊపిరాడక 17 మంది మృతి

8 మంది చిన్నారులు, 9 మంది పెద్దలు, వృద్ధులు మృతి

- చార్మినార్ సమీపంలో అత్యంత హృదయ విదారక ఘటన
- ఏసీ కంప్రెషర్ పేలి కిందంతస్తులో మంటలు
- తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లిన సహాయక సిబ్బంది
- రోబోతో మంటలు అదుపులోకి..
- ఒక్కొక్కరికి రూ. ఐదులక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.
- ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వం
- ఘటనా స్థలిని సందర్శించిన కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం మోడీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ తదితరులు

హైదరాబాద్ మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్‌లోని చార్మినార్‌కు అతి సమీపంలో గుల్జార్‌హౌస్ వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకున్న అత్యంత హృదయ విదారక ఘటనలో 17 మంది అగ్నికి ఆహుతయ్యారు. 8 మంది చిన్నారులు, 5గురు మహిళలు, 4 గురు పురుషులు మృతిచెందారు. చనిపోయినవారంతా ఒకే కుటుంబానికి చెందినవారు, బంధువులు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర

-మిగతా 2 లో





## లోతుగా దర్యాప్తు చేయండి

### అసలైన కారణాలను కనుక్కోండి

- గుల్జార్ హౌజ్ దుర్ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి
- కుటుంబ సభ్యులకు సానుభూతి
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



హైదరాబాద్ మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్‌లోని గుల్జార్ హౌజ్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల అసలైన కారణాలను తెలుసుకునేందుకు వీలుగా లోతుగా దర్యాప్తు చేయాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.

-మిగతా 2 లో



## పాక్‌లో లష్కరే అగ్రనేత హతం

- సైఫుల్లాను కాల్చి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు
- భారత్‌లో మూడు ప్రధాన ఉగ్రదాడులకు సూత్రధారి

న్యూఢిల్లీ మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ హతమయ్యాడు. ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు సైఫుల్లా ఖలీద్‌ను మట్టుబెట్టినట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వార్తా సంస్థ పీటీఐ నివేదించింది.ఇండియాలో జరిగిన మూడు ఉగ్రదాడుల్లో సైఫుల్లా ఖలీద్ కీలకంగా వ్యవహరించాడు. 2001లో రాంపూర్‌లోని సీఆర్పీఎఫ్ క్యాంపుపై దాడి చేశాడు. బెంగళూరులో 2005లో నిర్వహించిన

-మిగతా 2 లో



## గాజాపై ఆగని ఇజ్రాయిల్ విధ్వంసం..

### తాజాగా 135 మంది మృతి

రఫా

ఇజ్రాయిల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో టెల్ అవీవ్ గాజాపై భీకర దాడులను కొనసాగిస్తోంది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానిక దాడులు జరపడంతో ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26మందితో పాటు మొత్తం 103 మంది మరణించారని

-మిగతా 2 లో



## బీర్లను, బార్లను నమ్ముకొని రాష్ట్రంలో పాలన

### మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) రాష్ట్ర ప్రభుత్వం బీర్లను, బార్లను నమ్ముకుని పాలన కొనసాగిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. బీఆర్‌ఎస్ సర్కార్ హయాంలో మద్యంపై రాద్ధాంతం చేసిన నేతలే, నేడు ఆదే మద్యం ధరలు పెంచి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రకటించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఎక్సైజ్ విధానాన్ని పుణ్ణ పరిశీలించి

-మిగతా 2 లో

## సరస్వతి పుష్కరాల్లో పుష్కలమైన దోపిడి

- సాధువులు వచ్చిన ప్రవేశ పన్ను కట్టాల్సిందే
- సౌకర్యాలు సున్నా చార్జీల వసూళ్లలో మిన్న
- దర్శనం,పార్కింగ్ కు 500 వసూలు
- సాధువులను అవమానించిన ఆలయ ఈఓ

హైదరాబాద్,మే 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హయాంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సనాతన,హిందూ బంధుల మెప్పు పొందాలని భావించారు అందుకే ఏర్పాట్లలో లోటు రాకుండా భక్తులు ఇబ్బంది పడకుండా దాదాపు 40 కోట్లు కేటాయించారు కానీ పుష్కరాలు అలా ప్రారంభం

-మిగతా 2 లో









## భారత్ కు అమెరికా మరో షాక్ ?

### 4 కోట్ల విలువైన మామిడి పండ్ల ధ్వంసం..!

హైదరాబాద్, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) భారత్-అమెరికా మధ్య బంధాలు క్రమంగా బీటలు వారుతున్నట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. తాజాగా పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను మధ్యలోనే నిలిపేసి కాల్పుల విరమణ చేపట్టేలా ప్రధాని మోడీపై ఒత్తిడి చేసి ఒప్పించిన అమెరికా.. ఆ తర్వాత భారత్ తమకు 100 శాతం సుంకాల మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చిందని ఏకపక్షంగా ప్రకటించింది. ఈ రెండు షాకుల నుంచి కోలుకోక ముందే భారత్ కు అమెరికా మరో షాకిచ్చింది. అమెరికాకు

-మిగతా 2 లో

# పాతబస్తీలో అగ్నిప్రమాదం

(మొదటి తరువాయి)

విషాదాన్ని నింపింది. ప్రధాని మోడీ, సీఎం రేవంత్ స్పందించారు. తీవ్ర దిగ్భ్రాంత్రిని వ్యక్తం చేశారు. గుల్జార్‌హౌస్ సమీపంలోని జీప్లస్-2 భవనంలో మొదటి అంతస్తులో నగలు, ముత్యాల వ్యాపారులు ప్రహ్లాద్ మోదీ, పంకజ్ మోదీ, రాజేందర్ మోదీ కుటుంబసభ్యులు నివాసముంటు న్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో నగల దుకాణం నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు కావడం తో వ్యాపారి బంధువులు వారి వద్దకు వచ్చారు. శనివారం రాత్రి అందరూ ఇంట్లో పడుకున్నారు. అయితే కింది అంతస్తులో ఏసీ కంప్రెషర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పైఅంతస్తులకు వ్యాపించాయి. దట్టమైన పొగ వ్యాపించడం, ఒకే మెట్ల మార్గం ఉండటంతో బయటకు వచ్చే దారి లేక భవనంలో ఉన్నవారు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరయ్యారు, అపస్మారకస్థితిలోకి వెళ్లారు. ఆదివారం ఉదయం ప్రమాదం విషయం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, జీహెచ్‌ఎంసీ, ఇతర విభాగం అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లేమార్గం లేకపోవడంతో నిచ్చెన సహాయంతో మొదటి అంతస్తులోకి వెళ్లారు. తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లారు. డీఆర్ఎఫ్, జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి ప్రమాదంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. వారంతా అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే వారిని అంబులెన్స్‌లో ఉస్మానియా, యశోద (మలక్‌పేట్), డీఆర్డోవో అపోలో ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో 17 మంది మతి చెందగా, పలువురు గాయాల బారిన పడ్డారు. ఉదయం దాదాపు 6గంటల సమయంలో భవనంలో ఏసీ కంప్రెషర్ పేలడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలోనే ముగ్గురు మతి చెందగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో 14 మంది మతిచెందారు. మొత్తం 17 మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. మృతదేహాలకు ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారి కుటుంబసభ్యులకు, బంధువులకు అప్పగించారు. ఈ ఘటనపై అన్ని శాఖల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు మాట్లాడారు. అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదంలో కుట్రకోణం లేదని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరఫున సాయం అందిస్తామని కేంద్రమంతి కిషన్‌రెడ్డి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అయితే ఘటనపై ప్రభుత్వం అధికారులను పూర్తి వివరాలు అందించాలని కోరింది. ఘటన ఎలా జరిగింది అన్న దానిపై ఆరా తీసింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరలేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ వివరాలను అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించింది.

రోబోతో మంటలు అదుపులోకి..

ఆదివారం ఉదయం ఆరుగంటలకు ప్రమాదం జరిగింది. 6.16 నిమిషాలకు అగ్నిమాపక సిబ్బందికి ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన మొగల్‌పుర ఫైర్ ఇంజిన్ సిబ్బంది 6.17కి బయలుదేరి 6.20గంటలకల్లా ప్రమాదస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. మొత్తం 11 ఫైర్ ఇంజినేర్లు, ఒక రోబోట్, 70 మంది ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. మంటలను ఆర్పడానికి మొత్తం 2 గంటల సమయం పట్టిందని ఫైర్ డీజీ నాగిరెడ్డి తెలిపారు. సంఘటన విషయం తెలియగానే నిమిషాల వ్యవధిలోనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారని తెలిపారు. వారు తీవ్రంగా శ్రమించి చిక్కుకుపోయిన వారిని రక్షించారని, మంటలను అదుపులోకి తీసుకువచ్చారని చెప్పారు. ప్రమాద తీవ్రత మరింత పెరగకుండా నియంత్రించగలిగామన్నారు. క్షతగాత్రులకు మలక్‌పేట యశోద, ఆపోలో డీఆర్డీవో ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నామని, ఫైర్ ఎగ్జిట్ లేకపోవటం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన సమాచారం తెలిసిన వెంటన్టే ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, డీజీపీ జితేందర్, నగర మేయర్, నగర సీపీ, జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్‌తోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పలువురు ప్రముఖులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అధికారులను, బాధితులను సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున పరిహారం : డిప్యూటీ సీఎం

ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్న ట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహాతో కలిసి ఆయన ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇరుకైన మార్గంలో జీప్లస్-2 భవనానికి జీహెచ్ ఎంసీ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారనేదానిపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారు:

ప్రహ్లద్ (70), మున్ని (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), హమేరు (7), అభిషేక్ (31), శీతల్ (35), ప్రియాన్ష్ (4), ఇరాజ్ (2), ఆరూష్ (3), రిషబ్ (4), ప్రథమ్ (1.6), అనుయాన్ ( 3), వర్ష (35), పంకజ్ (36), రజిని (32), ఇద్దు (4).

ప్రధానితోపాటు పలువురు ప్రముఖుల తీవ్ర దిగ్భ్రాంతి

పాతబస్తీలో ఆదివారం జరిగిన ప్రమాదం ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు,, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తోపాటు పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గాజాపై ఆగని ఇజ్రాయిల్ విధ్వంసం..

(మొదటి తరువాయి)

ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 9మంది ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు చిన్నారులు చనిపోయినట్టు అధికారులు పేర్కొన్నారు. పదుల సంఖ్యలో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. తాజా దాడులపై ఇజ్రాయిల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. కాగా శనివారం ఒక్కరోజే 150 మంది ప్రాణాలు కోల్పోయారని, 450 మందికి గాయాలయ్యాయని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. ఆదివారం జరిపిన దాడుల్లో 135 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురైనప్పటి నుంచి 3 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మరణించారని వెల్లడించింది. దాడుల నేపథ్యంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగిం పునకు హమాస్ అంగీకరించని కారణం గానే దాడులను తీవ్రం చేసినట్టు తెలిపారు. 'మా బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోంది. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల ఒప్పందం కొనసాగింపును తిరస్కరించింది. ఈనేపథ్యంలోనే దాడులకు ఆదేశించాం. యుద్ధం లక్ష్యాలను సాధించ డానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సరస్వతి పుష్కరాల్లో పుష్కలమైన దోపిడి

(మొదటి తరువాయి)



అయ్యాయేలేదో ఇలా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవుడు వరం ఇచ్చిన పూజారి కక్ష కట్టినట్టు ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు ఇచ్చిన కింది స్థాయి అధికారుల కారణంగా భక్తులకు ఇబ్బంది కలుగుతోంది అందుకు దృష్టంతంగా పుష్కరాల పుణ్య స్నానాలకు ఒచ్చిన సాధువులే తమ కష్టాలను వెళ్ళబోసుకుంటున్నారు. చదువుల తల్లి అంతర్వాహిని జ్ఞాన సరస్వతి కి వచ్చిన పుష్కరాల సందర్భంగా అమ్మ ఆశీస్సులు పొందడం కోసం చాలా దూరం నుంచి వచ్చారు ఈ సాధువుల మనసును ఈఓ మహేష్ గాయపరిచారు అన్నింటి కంటే ముందు పుష్కరాలలో స్నానం చేయడానికి వచ్చే భక్తుల నుంచి పెద్ద మొత్తం లో డబ్బు వసూలు చేయాలి అనే విషయాన్ని వీరు తీవ్రంగా ఖండిస్తున్నారు ఆది కూడా తాము సాధువులము అని మా దగ్గర దారి ఖర్చులకు తప్ప ఏం ఉండవు అని చెప్పిన వినిపించుకోకుండా వారి పై దౌర్జన్యనికి దిగడం కలకలం రేపుతుంది. ప్రభుత్వం టోల్ గేట్ ఫ్రీ అని పెట్టిన ఇక్కడ మాత్రం పార్కింగ్,దర్శనం చార్జీల పేరుతో 500 వసూలు చేస్తున్నారు ఆలయ ఈఓ కమర్షియల్ వైఖరి పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### దేవాదాయ ధర్మాదాయ శాఖ పూర్తిగా కమర్షియల్ దోపిడి చేస్తోంది

– బాకీ నర్సయ్య భక్తుడు ( హైదరాబాద్ )



మేము హైదరాబాద్ నుండి వచ్చాము కాళేశ్వరం దగ్గర టోల్ గేట్ ఫ్రీ గానే వదిలారు కానీ ఇక్కడకు వచ్చాక పార్కింగ్,దర్శనం చార్జీలు అని 500 వందలు వసూలు చేస్తున్నారు ఇదేమిటి అని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు.

### ప్రభుత్వం వెంటనే ఈఓ కమర్షియల్ వైఖరి పై చర్యలు తీసుకోవాలీ

– సుక్క శ్రీలత భక్తురాలు ( నల్లగొండ )

ఎంతో దూరం నుంచి పుణ్య స్నానాలకోసం వస్తే ఇక్కడ మాత్రం మరి దారుణంగా ఉంది ఎక్కడ చూసినా దోపిడి జరుగుతుందో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి.



# తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు..!

(మొదటి తరువాయి)

పెరిగిన ధరలు ఈ నెల 19 నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరల్లో ఎలాంటి మార్పులుండబోవని పేర్కొంది. పెరిగిన ధరల వల్ల రాష్ట్రానికి దాదాపు రూ.3,500 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది.

గత నెలలోనే నిర్ణయం

మద్యం ధరలను పెంచాలని గత నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ బీర్లు, లిక్కర్ ధరలను పెంచాలని గతేడాది చివర్లోనే ప్రభుత్వానికి సిఫారసు చేసింది. బీర్లు, లిక్కర్ ధరలను ఒకే సారీ పెంచితే ప్రజల్లో వ్యతిరేక త వస్తుందనే భయంతో విడతల వారీగా పెంచుకుంటూ వచ్చారు. ఈ క్రమం లో నే ప్రభుత్వం ఫిబ్రవరిలో బీర్ల ధరలను 15 శాతం పెంచింది. ఫలితంగా అన్ని రకాల బీర్లపై సగటున రూ.30 వరకు పెరిగింది. తాజాగా క్వార్టర్‌పై రూ.10, ఆఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పెంచింది.

# లోతుగా దర్యాప్తు చేయండి

(మొదటి తరువాయి)

ఇలాంటి విషయాల్లో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరముందని నొక్కిచెప్పారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల సీఎం తీవ్ర విచారాన్ని, దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. మతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీనిచ్చారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడారని సీఎంవో ఈ సందర్భంగా తెలిపింది. తద్వారా సహాయక చర్యలను పర్యవేక్షించారని పేర్కొంది. వాటిని వేగవంతం చేయటంతోపాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు. అక్కడున్న బాధిత కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడారని వివరించింది.

# పాక్‌లో లష్కరే అగ్రనేత హతం

(మొదటి తరువాయి)

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో దాడులకు పాల్పడ్డాడు. 2006లో నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడడంలో కీలకంగా వ్యవహరించాడు సైఫుల్లా ఖలీద్. ఐదేండ్ల వ్యవధిలోనే జరిగిన ఈ దాడుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఖలీద్ నేపాల్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. అక్కడ వినోద్ కుమార్ పేరుతో తప్పుదు ధృవపత్రాలు సృష్టించి, స్థానిక మహిళ నగ్మా బానును వివాహం చేసుకున్నాడు. లష్కరే తోయిబా కార్యకలాపాలను నేపాల్ నుంచే ఖలీద్ సమన్వయం చేసినట్లు సమాచారం. ఇటీవల ఖలీద్ తన స్థావరాన్ని పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్ బాదిన్ జిల్లాలోని మట్లీకి మార్చాడు. లష్కరే తోయిబాతో పాటు దాని ప్రధాన సంస్థ జమాద్-ఉద్-దవా కోసం ఖలీద్ పని చేస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలతో పాటు నియామకాలు, నిధుల సేకరణపై సైఫుల్లా దృష్టి సారించాడు.

# బీర్లను, బార్లను నమ్ముకొని రాష్ట్రంలో పాలన

(మొదటి తరువాయి)

అవసరమైన సవరణలు చేస్తామనీ, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఒకవైపు ఎక్సైజ్ ద్వారా ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తూ, మరోవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు సరైన కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు

# భారత్ కు అమెరికా మరో షాక్ ?

(మొదటి తరువాయి)

భారత్ నుంచి వెళ్లిన 15 మామిడి పండ్ల షిప్ మెంట్ లను దేశంలోని వివిధ ఎయిర్ పోర్టుల్లో అధికారులు నిలిపివేశారు. సరైన పత్రాలు లేవనే కారణం చూపుతూ వాటిని దేశంలోకి అనుమతించకుండా అడ్డుకున్నారు. వీటి విలువ 5 లక్షల అమెరికా డాలర్లు. ఇది భారతీయ కరెన్సీలో 4.28 లక్షలు. దీంతో వీటిని తిరిగి భారత్ కు తీసుకెళ్లిపోవడం లేదా అక్కడే ధ్వంసం చేయాల్సిన పరిస్థితి రైతులకు ఎదురైంది. దీంతో తిరిగి ఇంత సరుకు భారత్ కు రవాణా ఛార్జీలు భరించి తీసుకెళ్లే పరిస్థితి లేక అక్కడే ధ్వంసం చేసేస్తున్నారు భారత్ నుంచి వచ్చిన మామిడి పండ్లను లాస్ ఏంజెల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటా సహా పలు ఎయిర్ పోర్టుల్లో అమెరికా అధికారులు ఏకకాలంలో అడ్డుకోవడం వెనుక ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలే కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో అక్కడికి మామిడి పండ్లను పంపిన భారతీయ రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఈ ఘటనతో మరోసారి అమెరికాకు మామిడి పండ్లు పంపేందుకు రైతులు సాహసించలేని పరిస్థితి ఎదురవుతోంది. వాస్తవానికి భారత్ కు అతిపెద్ద మామిడిపండ్ల ఎగుమతిదారుగా ఉన్న అమెరికా తీసుకున్న నిర్ణయం కేంద్రానికి కూడా షాకిచ్చినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణపైనా, ఆ తర్వాత సుంకాలపైనా ట్రంప్ ప్రకటనల్ని భారత్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తున్న పరిస్థితుల్లో ఈ మామిడి పండ్ల తిరస్కరణ వ్యవహారం ఇరు దేశాల్లోనూ చర్చనీయాంశమైంది. అయితే దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటో అమెరికా, భారత్ ఇరువురూ అధికారికంగా ఇంకా బయటపెట్టలేదు.

## 2025 మే 19, సోమవారం తెలుగు పంచాంగం



మాసం -పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
షష్ఠి: మే 18, ఉదయం 5:58 నుండి మే 19, ఉదయం 6:11 వరకు
సప్తమి: మే 19, ఉదయం 6:11 నుండి మే 20, ఉదయం 5:52 వరకు
నక్షత్రం
శ్రవణ: మే 18, సాయంత్రం 6:52 నుండి మే 19, సాయంత్రం 7:29 వరకు
ధనిష్ఠ: మే 19, సాయంత్రం 7:29 నుండి మే 20, సాయంత్రం 7:32 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 10:44
చంద్రాస్తమయం: మే 20, ఉదయం 9:36
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:13 - 5:01
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 - 12:38
అమృతకాలం: ఉదయం 8:49 - 10:28
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:23 - 8:59
యమగండం: ఉదయం 10:36 - మధ్యాహ్నం 12:12
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:38 - 1:29
వర్జ్యం: రాత్రి 11:30 - మే 20, ఉదయం 1:06

# ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**
**-న్యామతపూర్ గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు**



**కడ్తాల్, మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని దైవచింతన అలవాటు చేసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం కడ్తాల మండలంలోని న్యామతాపూర్ గ్రామంలో స్థలదాత రవీందర్ రెడ్డి తల్లిదండ్రులు న్యామతాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి లక్ష్మమ్మ, మోహన్ రెడ్డి ల జ్ఞాపకార్థం గ్రామంలో మాత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లు హాజరయ్యారు. మాత పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు స్నేహ భావంతో మెలుగుతారని ఆయన అన్నారు. గ్రామాలలో నిర్వహించే ప్రతి పండుగలను ప్రతి ఒక్కరూ పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకుంటూ అనాదిగా వచ్చే ఆచార వ్యవహారాలు పాటిస్తూ ప్రత్యేకంగా పూజలు చేస్తుంటారని గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహించే బొడ్రాయి పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండుగ కోసం యాటలు, నైవేద్యాలు ఆనవాయితీగా చేసే పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. మాత పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ 6, లక్షలు విరాళంగా అందజేసిన గుడి దాత మహేష్ ను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, రావిచెడు మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఆలయ ధర్మకర్త పద్మ రాములు, కడ్తాల్ బి.ఆర్.ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్, నాయకులు సురేష్, వెంకటేష్, రాములు, అదేవిధంగా ముదిరాజ్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో ముగిసిన సోషల్ టీచర్ల మొదటి విడత శిక్షణ కార్యక్రమం



**అబ్దుల్లాపూర్మెట్, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లాలోని 9 మండలాల 150 మందికి పైగా సాంఘిక శాస్త్ర టీచర్లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో తేది 13.05.2025 నుండి 17.05.2025 వరకు కోర్స్ ఇంచార్జి స్థానిక ఎంఈవో జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులలో ప్రభుత్వ పాఠశాలల, మోడల్ పాఠశాలల మరియు కేజీబీవీ టీచర్లు పాల్గొని విషయ బోధనలో మెలకువలు తరగతి గదిలో పాటించాల్సిన బోధనా పద్ధతులు మరియు వ్యూహాల గురించి శిక్షణ పొందడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంను ప్రభుత్వ అధికారులు రాష్ట్ర విద్య శాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య, టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు, తపస్ రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశీ రావు మరియు పూజరి రమేశ లు హాజరై సాంఘిక శాస్త్ర టీచర్ ల సమస్యలు తెలుసుకుని అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. శనివారం నాడు శిక్షణ కార్యక్రమం సోషల్ టీచర్లు పూజరి రమేశ, విజయ్ కుమార్ మరియు సోషల్ టీచర్లు తమకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించిన ఎంఈవో జగదీశ్వర్ కి, ఆర్పీ లు జీవీ, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ కుమార్, యుగంధర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీశైలం లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాజి రెడ్డి, యాదగిరి, రాజేందర్, శ్రీనివాస్, గాలయ్య, కొండల్ రెడ్డి, రాములయ్య, జంగయ్య, శోభారాణి, చిట్టెమ్మ, అంబికా, గంగా, కృష్ణవేణి, రాము, రాజు తదితర సోషల్ టీచర్లు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్లా వంశీచంద్ రెడ్డి



**కడ్తాల్, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలం న్యామంతాపూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడిలో పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆమన్‌గల్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహా, పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువతా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాల మరియు బొడ్రాయి పతిష్ట ప్రారంభోత్సవాలకు రండి

**-మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు వెలిజర్ల శివాలయ పునర్నిర్మాణ కమిటీ ఆహ్వానం**



**షాద్ నగర్, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెలిజర్ల గ్రామంలో నిర్వహించే శివాలయ, రామాలయ, నవగ్రహాలు, నాగదేవతలు, బొడ్రాయి, పోతురాజు విగ్రహాల మరియు ధ్వజస్తంభాల ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణని శివాలయ పునర్నిర్మాణ కమిటీ వెలిజర్ల కరపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. తేదీ 19-05-2025 నాడు జరిగే ఈ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామస్తులు పుర ప్రముఖులు అధికారులు స్థానిక నాయకులందరూ రానున్నందున మీరు ముఖ్య అతిథిగా మీరు రావాలని కోరారు. ఆహ్వాన పత్రిక అందుకున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ అందుకు సానుకూలంగా స్పందిస్తూ గ్రామస్తులు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో శివాలయ పునర్నిర్మాణ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈరమోని రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దోడల వెంకటేష్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనిమి ముకుందం గౌడ్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంగలి నరేష్, బిజెపి సీనియర్ నాయకులు మేక నరేందర్ రెడ్డి, పాత్లవత్ శ్రీను నాయక్, లాస్కర్ నాయక్, మోహన్ సింగ్,అమీర్ పేట వెంకటేష్ గౌడ్, గ్రామస్తులు ఎల్లారం సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మాడుగులలో స్వయంభు శివాలయంలో దొంగతనం

**- దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**మాడుగుల, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని పెద్ద మాడుగుల గ్రామ శివారులో వెలసిన స్వయంభు శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు పంజా విసిరారు. గర్భగుడి తాళం, హుండీలు పగలగొట్టి అందులోని నగదును అపహరించడం ఆలయ భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనను గుర్తించిన మాడుగుల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేసి తక్షణమే దర్యాప్తును ప్రారంభించారు. ఆలయ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచి, ఘటనకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామానికి చెందిన కోటి శ్రీనివాస్ లక్ష్మి దంపతుల ప్రథమ కుమార్తె శ్రీయ, సాగర్‌ల వివాహ వేడుక మెట్‌పల్లి కేవన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య యువ నాయకుడు దేశెట్టి జీవన్ జెడి సుమన్ సాయి రెడ్డి మాజీ ఉప సర్పంచ్ కోటి దేవా రెడ్డి మరియు కోటి రాజారెడ్డి దశరథం మాజీ కోఆప్షన్ సభ్యుడు చిన్నరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ అరుణ్ తదితరులు వేడుకలో పాల్గొన్నారు

# మైసమ్మ మృతి పట్ల నేతల సంతాపం



ఆమనగల్లు, మే18(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆమనగల్లు పట్టణ మాజీ వార్డు సభ్యులు వసుపుల సాయిలు మాతృమూర్తి మైసమ్మ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు, పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మైసమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఖాదర్ ఖాద్రి, చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# యంగంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కి నివాళులు





**కల్వకుర్తి, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి గ్రామ మాజీ ఎంపీపీ,సర్పంచ్ అయినటువంటి లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ శ్రీనివాస్ రెడ్డి మృతికి సంతాపం తెలిపి మృతదేహం పైన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,అండగా ఉంటామని అన్నారు.వారితో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగమయ్య జాతరకు బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

-లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు

-లికన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం...

-పాల్గొన్న బిజెపి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు.



**మహేశ్వరం,మే18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి,శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అంజి రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి,రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు మోక్షం

– చర్యలు చేపట్టిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం మే18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డుపై రోజూ 10,000 నుండి 15,000 వరకు భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని లిబిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిలి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో ఆమె, రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, సామ్యూల్ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# లింగమయ్య గుట్టలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు



**మహేశ్వరం,మే18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ఉన్న లింగమయ్య గుట్టలో ఆ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు లిబిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిలి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్ట లో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు అని చెప్పారు. అనంతరం పూజలు పూర్తయిన అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడారు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న కానిస్టేబుల్






- ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకుని బాకీలు ఇస్తున్న వైనం
- అధిక వడ్డీ వసూలు చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్న ఖాకీ
- బాధితురాలి ఫిర్యాదు మేరకు కానిస్టేబుల్ పై కేసు నమోదు

**హైదరాబాద్,మే 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** వినాయక నగర్, ప్రజల ఆస్తులతో పాటు, వారికి రక్షణగా ఉండాల్సిన పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ వక్ర బుద్ధి బయటపడింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ డబ్బులు అవసరం ఉన్న వారి దగ్గరికి స్వయంగా వెళుతూ వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ డబ్బులు అప్పుగా ఇవ్వడం వ్యాపారంగా పెట్టుకున్నాడు. అక్రమంగా వడ్డీ వ్యాపారం చేయడమే కాకుండా తన వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్న వారి వద్ద నుండి ముక్కుపుండి మరి అధిక వడ్డీ వసూలు చేస్తూ లక్షల్లో లావాదేవీలు నడుపుతున్న ఓ సివిల్ కానిస్టేబుల్ వ్యవహార శైలి ఎట్టకేలకు బట్టబయలైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

**– మెండోరా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఖాకీ**

మెండోరా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కలివేరి గంగాధర్ సీనియర్ కానిస్టేబుల్ గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా చిత్తూరు నడపడంతో పాటు వడ్డీ వ్యాపారం సైతం కొనసాగిస్తున్నాడు. సదరు కానిస్టేబుల్ రూ.100కు ఐదు శాతం చొప్పున అవసరం ఉన్నవారికి డబ్బులను బాకీలుగా ఇవ్వడమే వ్యాపారంగా కొనసాగిస్తున్నాడు. సదరు కానిస్టేబుల్ అవసరమున్న వారికి డబ్బులను ఊరికేనే ఇవ్వకుండా, వారికి సంబంధించిన ఆస్తులు ప్రాపర్టీలను తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకొని మరి అధిక వడ్డీకి డబ్బులు బాకీగా ఇస్తున్నాడు. గత రెండేళ్ల క్రితం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే ఓ మహిళకు డబ్బులు అవసరం ఉండడంతో విషయం తెలుసుకున్న సదరు కానిస్టేబుల్ నేరుగా ఆమె వద్దకు వెళ్లినట్లు సమాచారం. మీకు డబ్బులు అవసరం ఉన్నవి కదా నేను ఇస్తాను వడ్డీకి మీ దగ్గర ఉన్న రూ.20 లక్షల విలువ చేసే ప్లాటు తన పేరు మీద చేయాలంటూ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. అనంతరం వడ్డీ పేరుతో సదరు మహిళను తరచూ ఇబ్బందులు పెడుతుండడంతో విసిగి వేసారి పోయిన బాధితురాలు శనివారం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో కానిస్టేబుల్ గంగాధర్ పై రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మహమ్మద్ ఆరిఫ్ కేసు నమోదు చేశారు. అలాగే మరొకరికి సైతం డబ్బులు అవసరం ఉండడంతో అధిక వడ్డీకి వారికి డబ్బులను బాకీగా ఇచ్చిన కానిస్టేబుల్ వడ్డీ కట్టాలంటూ వేధింపులకు గురిచేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. దీంతో ఈ మరో సంఘటనలో సైతం కానిస్టేబుల్ గంగాధర్ పై సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవానులకు వందనాలు ...

–నేడు తిరంగా యాత్రను విజయవంతం చేయండి

– దేవిశెట్టి నవీన్ కుమార్



**కరీంనగర్, మే18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, . 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు.భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు.ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియ జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

**–మాజీ జెడ్పిటిసి డాక్టర్ దాప్యా విజితా రెడ్డి**



**వెల్దండ, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి దాప్యా విజితా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరి జల ప్రారంభ కార్యక్రమం సందర్భంగా, అలాగే వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో పర్యటన సందర్భంగా ఆమె ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ఒకసారి ఆలోచించుకోవాలని విజితా రెడ్డి వ్యాఖ్యానించారు. కల్వకుర్తికి, కొడంగల్‌కు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని,ఇక్కడ కూడా మెడికల్ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్, వెల్దండ మండలానికి డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలని ఆమె కోరారు. పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా కాకుండా, అభివృద్ధి జిల్లా గా మార్చే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డికి ఉందని,పుట్టిన నేలపైన రుణం తీర్చుకునేలా అభివృద్ధి చర్యలు తీసుకోవాలి అని విజితా రెడ్డి అన్నారు. ఈ ప్రాంతానికి వాగ్దానించిన హామీలను నిలబెట్టుకుని,ముఖ్యమంత్రి పర్యటనలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె సూచించారు.

# బొడ్మట్పల్లిలో వీరభద్రుడి చరిత్ర ఒగ్గు కథ

**సంగారెడ్డి మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్పల్లి వీరభద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వీరభద్ర స్వామి చరిత్ర ఒగ్గు కథ నిర్వహించారు. ఒగ్గు కథను రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి సౌజన్యంతో వేములవాడ మిద్దె రాములు ఒగ్గు కళాకారుల బృందం చే నిర్వహింపజేశారు. ఒగ్గు కథలో పలు వేషధారణలతో, బోనాల ఊరేగింపుతో అందరిని అలరించారు. వీరభద్రుడి జీవిత చరిత్రను పాటల రూపకంగా కథతో వివరించారు. ఒగ్గు కథ ప్రారంభోత్సవానికి హాజరైన మఠం బిక్షపతిని ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజ్, వైస్ చైర్మన్ ఈశ్వరప్ప శాలువాతో సన్మానించారు. ఒగ్గు కథ వీక్షించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో మిస్టర్ చాయ్ డ్యూడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల,మే18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో యువత స్వయం ఉపాధిలో రాణించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని చేవెళ్ల రోడ్ లో ఆదివారం మిస్టర్ ఛాయ్ డ్యూడ్ ఫ్రాంఛైజ్ ను ఆయన ప్రారంభించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలాన్ని వృధా చేసుకోకుండా ఎవరి అభిరుచి మేరకు వారు, ఎవరి శక్తి సామర్థ్యాల మేరకు, ఇష్టమైన స్వయం ఉపాధిని చేపట్టి, వారితోపాటు ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మిస్టర్ డ్యూడ్ చాయ్ ఫ్రాంఛైజ్ నీ స్వయం ఉపాధిగా ఎంచుకున్న ఓనర్స్ శేరి లతా లక్ష్మారెడ్డి, అరుణ సంజీవరెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి చిరకాల మిత్రుడు వారికి చేదోడు వాదోడుగా నిలచిన ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, చిన్న నరసింహులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, కోడి లింగం, మొగులయ్య, రాము పంతులు, దోబీపేట్ చంద్రయ్య, శకుంతల, ఏనుగు వినోద్ రెడ్డి, మాల బాలయ్య, మల్లెపూల శంకరయ్య, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, సోమశంకర్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# హిందూ శక్తిని ఒక తాటిపైకి తీసుకురావడానికి హిందూ ఏక్తా యాత్ర



**కరీంనగర్, మే 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈనెల 22 తారీకు కరీంనగర్ లో జరగనున్న హిందూ ఏక్తా యాత్ర ముఖ్యఅతిథిగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ హాజరవుతున్నారు ప్రజలు భారీ ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ నాయకులు ఎరవెల్లి సనత్ కుమార్, దేవిశెట్టి ఆశ్రిత్, అశోక్ పున్నం, ఆశ్రిత్ , మహేష్, అభినవ్, అజయ్ తదితరులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవం

**–"ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం**
**– సేవలే మా సైన్యం" అంటున్న డాక్టర్ రామ్‌రాజ్**
**–ఉచిత వైద్య శిబిరాలు –నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న లిమ్స్**




**శంషాబాద్, మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శంషాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లలో ఒకటైన లిమ్స్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌రాజ్ మాట్లాడుతూ
"మా హాస్పిటల్ ప్రారంభమైన నాటి నుండి ప్రజల ఆరోగ్యమే మేం ముందు ఉంచాం. అధునాతన సాంకేతికతతో, అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఇప్పటివరకు వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, పరీక్షలు, మందులు అందించాం."ఇబ్రాహీంపట్నం, కొత్తూరు, శంషాబాద్, తొండుపల్లి ప్రాంతాల్లో లిమ్స్ హాస్పిటల్ బ్రాంచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి నెలా ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, ఈ శిబిరాల్లో హృద్రోగ, మహిళా, పిల్లల, మూత్రపిండాలు, చర్మ వ్యాధులు, కంటి సమస్యల వంటి అనేక విభాగాల్లో సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:డాక్టర్లు – సంతోష్, విశ్వనాథ్, నరేష్, గోవర్ధన్, శ్వేతా, స్మిత, నిషిత్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రవి, కిరణ్, ప్రత్యూష, శ్యామ్ సుందర్, అనిల్ ప్రసన్న, అనురాధ, విజలక్ష్మి, శృతి, గాయత్రీ, సోఫియా, నెక్టర్ తదితరులు. పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, హాస్పిటల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. వైద్య సేవల పట్ల నిబద్ధత, సేవా దృక్పథం లిమ్స్ హాస్పిటల్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని వక్తలు అభిప్రాయపడ్డారు. హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పెద్ద ఎత్తున ప్రజల ఆదరణ పొందింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**వెల్దండ, మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొట్ర గ్రామానికి చెందిన రమేష్ తన బంధువులను కలుసుకునేందుకు బైరాపూర్ వెళ్లగా, ఆదివారం ఉదయానికి రోడ్డు పక్కన బైకుతో పాటు అతని మృతదేహం కనబడింది. స్థానికులు ఈ విషాదకర ఘటనను గుర్తించి పోలీసులకు సమాచారాన్ని అందించారు.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరావాల్సి ఉంది.

# నిత్యం పర్యవేక్షణ చేస్తున్నాం

**–ఆలయ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేష్ గౌడ్**



**ఎల్లారెడ్డిపేట మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లిగుడిపై మొలిచినటువంటి రావి చెట్టుపై సామాజిక మాధ్యమాల్లో వార్తలురాగా, ఆలయ చైర్మన్ గడ్డం జితేందర్ స్పందించారు. అట్టి చెట్టు గత పది సంవత్సరాల క్రితమే గుడిపై రాళ్ళ మధ్యలోనే మొలిచింది. ఎలాంటి నీరు భూమి నుంచి అందకపోయినా అది బ్రతుకుతుంది. ఆ మొక్క వేసవి కాలంలో ఎండిపోయినప్పటికీ, ఈమధ్య కురిసిన చిరుజల్లులకి చిగురించింది. ఈ మొక్కను నరికివేస్తే, నరికిన వారికి ఏదైనా కీడు జరుగుతుందోనన్న భయంతో, దానిని నరికివేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. ఆలయ అర్చకులు సలహా, సూచనతో, ఈ రోజు అట్టి చెట్టు కత్తిరించటం జరిగింది. ప్రస్తుతం బాలాలయంలో మాత్రమే వేణుగోపాల స్వామి వారు దర్శనమిస్తున్నాడు. బాలాలయంలో నిత్యం పూజ, అర్చన, తీర్థ ప్రసాద నివేదన జరుగుతుంది. ఆలయ అర్చకులు బాలాలయంలో మాత్రమే అందుబాటులో ఉంటారు. నిత్యం భక్తులు స్వామి వారిని బాలాలయంలోనే దర్శించుకుంటున్నారు. సంప్రదాయంగా, ఆధ్యాత్మికతతో నిత్యం స్వామి వారికి జరగవలసిన సేవలను ఆలయ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట. వెంకటేష్ గౌడ్ , ఆలయ అర్చకులు బీటుకూరి నవీన్ ఆచారిచే జరిపిస్తున్నారు. ప్రతి నిత్యం ఆలయ కార్యక్రమములను చైర్మన్, వైస్ చైర్మన్ పర్యవేక్షిస్తున్నామన్నారు

# పెళ్లి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం.

**మహేశ్వరం, మే 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యాదగిరి కృష్ణ కుమార్తె పెళ్లికి యశ్వా ఫౌండేషన్ చైర్మన్ పల్నాటి నరేష్ నేత పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి పేదల కోసం యశ్వ ఫౌండేషన్ అన్ని రంగాలలో ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. మానవసేవయే మాధవసేవ గా భావించి మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత మేరకు ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేయడంలో ముందుకు రావాలని ఆయన కోరారు.

# ఆందోళన రేకెత్తిస్తున్న కరోనా వేరియంట్..



## కేసులు పెరుగుతుండడంతో కొత్త వ్యాక్సిన్‌కు ఆమోదం..!

**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఢిల్లీ**

ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆసియా ఆదేశాల్లో (హాంకాంగ్-సింగపూర్) పెరుగుతున్న కరోనా కేసులు ఆరోగ్య నిపుణుల్లో ఆందోళనను రేకెత్తించాయి. గత కొన్ని వారాల్లో కరోనా కేసులు గణనీయంగా పెరిగాయని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కరోనా ఇన్ఫెక్షన్ కేసులు పెరగడమే కాకుండా చాలాచోట్ల ఆసుపత్రుల్లో చేరే రోగుల సంఖ్య పెరిగింది. ఈ పెరుగుతున్న కేసులకు కొత్త వేరియంట్ కారణమని ఇప్పటి వరకు నిపుణులు ప్రకటించలేదు. అయితే, వ్యాక్సిన్ రోగనిరోధక శక్తి తగ్గుతోందని, ఫలితంగా వైరస్ ప్రభావం మరోసారి కనిపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తుగా కరోనాకు బూస్టర్ వ్యాక్సిన్ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా రక్షణ ఉంటుందన్నారు.గతంలో ఫ్లూ మాదిరిగానే కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని పలు ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి. ఆగ్నేయాసియాలోని అనేక ప్రాంతాలలో కోవిడ్-19 కొత్త వేరియంట్ తర్వాత ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ వైరస్ మరోసారి వినాశనం కలిగించబోతోందా? కోవిడ్-19 నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి మనమందరం మునుపటిలాగే చర్యలు తీసుకోవాలా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. హాంకాంగ్, సింగపూర్ వంటి నగరాల్లో ఆసుపత్రిలో చేరడం, మరణాలతో పాటు కొత్త కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. దాదాపు సంవత్సరం తర్వాత తొలిసారిగా కేసులు పెరుగుతున్నాయి. అనేక దేశాలలో పెరుగుతున్న ప్రమాదాలను చూసి, ఆరోగ్య సంస్థలు ప్రజలను అప్రమత్తం చేశాయి. మరో వైపు పెరుగుతున్న ముప్పు మధ్య యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నోవావాక్స్ కొత్త వ్యాక్సిన్‌ను ఆమోదించింది. అమెరికాకు చెందిన నెబ్రాస్కా మెడిసిన్‌లో అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ మార్క్ ఈ రూప్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఎల్‌పీ.8.1 వేరియంట్ ద్వారా కేసులు పెరుగుతున్నాయన్నారు. 70శాతం కేసులకు ఈ వేరియంట్ కారణమని.. 9శాతం కేసులకు ఎక్స్‌ఎఫ్‌సీ వేరియంట్ కారహన్నారు. ఒమిక్రాన్ అసలు వేరియంట్ ప్రస్తుతం కనుమరుగైందని.. ప్రస్తుతం సబ్ వేరియంట్స్ మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. ఈ వేరియంట్లు అంత ప్రమాదకరమేమీ కాదని.. కాలక్రమేణా ప్రజల రోగనిరోధక శక్తి బలహీనపడడం వల్ల వైరస్ మరింత సులభంగా వ్యాపిస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఏప్రిల్ ప్రారంభంలో ఎల్‌పీ.8.1 వేరియంట్ కారణంగా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఇన్ఫెక్షన్ కేసులు పెరిగాయి. యూకే, ఆస్ట్రేలియా సహా అనేక ప్రాంతాల్లో ఈ వేరియంట్ కారణంగా ఇన్ఫెక్షన్ పెరిగినట్లు పలు నివేదికలు పేర్కొన్నారు. జనవరిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎల్‌పీ.8.1 వేరియంట్‌ని.. అండర్ మానిటరింగ్ వేరియంట్‌గా పేర్కొంది.

# దేశ రాజధాని ఢిల్లీలో రెండు వేర్వేరు అగ్ని ప్రమాదాలు




**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీ లోని ఓ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నాలుగు, ఐదో అంతస్తుల్లో మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో విద్యార్థులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు.ఓల్డ్ రాజేందర్‌నగర్‌లోని బడాబజార్ రోడ్డులోని ఓ కోచింగ్ సెంటర్‌లో ఉదయం 11.08 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తమకు సమాచారం అందిందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. వెంటనే తమ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారని అన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వ్యాపించి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. ఇదిలావుంటే వెస్ట్ ఢిల్లీలోని పశ్చిమ్ విహార్‌లో కూడా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. మూడో అంతస్తులోని ఓ గదిలోంచి మంటలు చెలరేగడంతో ఐదు అగ్నిమాపక శకటాలతో మంటలు అదుపు చేశారు. పశ్చిమ్ విహార్ మెట్రో స్టేషన్ సమీపంలోని హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. మంటలు చెలరేగడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు.

# గాజాపై కొనసాగుతున్న ఇజ్రాయెల్ బాంబు దాడులు..

## -125 మంది మృతి



**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):, గాజా**

గాజా పై ఇజ్రాయెల్ బాంబు దాడులు కొనసాగుతున్నాయి. హమాస్ తో ఉద్రిక్తతల నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులను కొనసాగిస్తోంది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై టెల్ అవీవ్ వైమానిక దాడులు జరపడంతో ఖాన్ యూనిస్‌లో 20 మంది, ఉత్తర గాజాలో 36 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 10 మంది సహా మొత్తం 125 మంది మరణించారని అక్కడి అధికారులు ప్రకటించారు.మొత్తం మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 9 మంది ఉన్నారని, వారిలో ఏడుగురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎలాంటి ప్రకటన చేయలేదు. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన జరిగినప్పటి నుంచి 3 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృత్యువాత పడినట్లు అక్కడి విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు ఇటీవల కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులను తీవ్రం చేసినట్లు తెలిపారు. తమ బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు నిరాకరించిందని అన్నారు. గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# పరేషన్ సింధూర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు.. అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ అరెస్ట్..

**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):, ఢిల్లీ**



భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన అశోకా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను హర్యానాలోని సోనీపట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలీఖాన్‌ను ఢిల్లీలో అరెస్టు చేసినట్లు సోనీపట్ ఏసీపీ రాయ్ అజీత్ సింగ్ తెలిపారు. యూనివర్సిటీలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతిగా అలీఖాన్ వ్యవహరిస్తున్నారు. అయితే, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మీడియా బ్రీపింగ్‌లో పాల్గొన్న కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ప్రొఫెసర్ తప్పుపట్టారు. సోఫియా ఖురేషీ, వ్యోమికా సింగ్ ఇద్దరూ జరిగింది జరిగినట్టుగా మీడియాకు చెప్పలేదని.. దేశ ప్రజలు కోరుకున్నది చెప్పారన్నారు. ప్రభుత్వం తరపున మాట్లాడుతున్న వారు క్షేత్ర స్థాయిలో జరిగిన నిజాలను మాత్రమే చెప్పాలని.. లేకపోతే అది వంచనే అంటూ కామెంట్ చేశారు.అయితే, ఈ వ్యాఖ్యలను తప్పుపడుతూ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. అదే రోజున తమ ఎదుట హాజరు కావాలని మే 12న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేణు భాటియా నోటీసులు జారీ చేశారు. అయితే, తన వ్యాఖ్యలకు రాష్ట్ర మహిళా కమిషన్ వక్రభాష్యం చెప్పిందని ప్రొఫెసర్ ఆరోపించారు. మహిళా కమిషన్ నా వ్యాఖ్యలను తప్పుడు తప్పుడు ఉద్దేశంతో చదివిందని.. తప్పుగా అర్థం చేసుకొని ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందన్నారు. తన మాటల్లోని అర్థాన్ని మార్చేందుకు ప్రయత్నించిందని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. అయితే, ఈ వ్యవహారంలో జాతేది గ్రామ సర్పంచ్ వాంగ్మూలాన్ని సైతం పోలీసులు నమోదు చేసి తాజాగా అరెస్టు చేశారు. అయితే, ఈ వ్యవహారంపై అశోకా యూనివర్సిటీ స్పందించింది. ప్రొఫెసర్ వ్యాఖ్యలు వ్యక్తిగతమని.. వాటితో యూనివర్సిటీకి సంబంధం లేదని తెలిపింది. భారత సైన్యాన్ని చూసి యూనివర్సిటీతో పాటు అందరూ గర్విస్తున్నారని పేర్కొంది. జాతీయ భద్రత కోసం సైన్యం ఎలాంటి ఆపరేషన్లు చేపట్టినా అండగా ఉంటామని స్పష్టం చేసింది.

# ప్రతిపక్షాలు ఏకం కావాలి..

## గవర్నర్ అధికారాలపై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలి: ఎంకే స్టాలిన్



**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్): చెన్నై**

ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పిలుపునిచ్చారు. గవర్నర్ అధికారాలపై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలని ఆయన కోరారు. బీజేపీయేతర రాష్ట్రాల సీఎంలకు మే 17న లేఖలు రాశారు. బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్‌కు సుప్రీంకోర్టు గడువు విధించడాన్ని ఎంకే స్టాలిన్ గుర్తుచేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మే 13న రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించడాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కోర్టు నిర్ణయాన్ని లెక్కచేయకుండా గవర్నర్ అధికారాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా కోర్టును ఆశ్రయించడం వారి దుష్ట ఉద్దేశాన్ని సూచిస్తున్నదని ఆరోపించారు.కాగా, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలను వ్యతిరేకించాలని బీజేపీయేర రాష్ట్రాల ప్రభుత్వాలను డీఎంకే అధ్యక్షుడైన ఎంకే స్టాలిన్ కోరారు. 'మన సుప్రీంకోర్టు తన చారిత్రాత్మక తీర్పులో (తమిళనాడు రాష్ట్రం తమిళనాడు గవర్నర్) సమర్థించిన విధంగా, రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించడానికి, సంరక్షించడానికి మనం కోర్టు ముందు సమన్వయంతో కూడిన చట్టపరమైన వ్యూహాన్ని రూపొందించాలి. ఐక్య ఫ్రంట్‌ను ప్రదర్శించాలి. ఈ కీలకమైన విషయంలో మీ తక్షణ, వ్యక్తిగత జోక్యం కోసం నేను ఎదురు చూస్తున్నా' అని ఆ లేఖలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కేరళ, జార?ండ్, పంజాబ్, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రులకు ఎంకే స్టాలిన్ లేఖలు రాశారు.

# కశ్మీర్‌లో గులాంనబీ పార్టీకి ఎదురుదెబ్బ.. మాజీ ఎమ్మెల్యే రాజీనామా

**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):జమ్ముకశ్మీర్**



జమ్ముకశ్మీర్ లో సీనియర్ పొలిటీషియన్, కేంద్ర మాజీ మంత్రి గులాంనబీ ఆజాద్ స్థాపించిన పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొహమ్మద్ అమీన్ భట్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.అమీన్ భట్ 2014లో జమ్ముకశ్మీర్‌లోని దేవ్‌సర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కేంద్రంలోని మోదీ సర్కారు జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి కూడా అయిన గులాంనబీ ఆజాద్ ఆర్టికల్ 370 రద్దును తీవ్రంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ పేరుతో సొంత పార్టీని స్థాపించారు. ఆజాద్‌కు మద్దతుగా అప్పుడు పలువురు నాయకులు లో చేరారు. అలా చేరినవారిలో అమీన్ భట్ కూడా ఒకరు. అయితే ఇవాళ ఆయన ఆజాద్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇన్నాళ్లు పార్టీలో తనకు అవకాశం ఇచ్చిన గులాంనబీ ఆజాద్‌కు అమీన్ భట్ కృతజ్ఞతలు తెలిపారు. ఆజాద్ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తున్న వారిపైకి దూసుకెళ్లిన లారీ..

## నలుగురు మృతి

**మే18: (నీలగిరి ఎక్స్ ప్రెస్):పూర్**

రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తున్న వారి మీదకు లారీ దూసుకెళ్లింది. ఈ సంఘటనలో నలుగురు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో పెళ్లి వేడుకకు హాజరై తిరుగు ప్రయాణమైన కుటుంబం ప్రయాణించిన వ్యాన్, పిండవాల్ హిలావాడి బస్టాండ్ సమీపంలో రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆ వ్యాన్‌లో ఉన్న నలుగురు స్వల్పంగా గాయపడ్డారు.కాగా, పెళ్లి వేడుక నుంచి తిరిగి వస్తున్న మరికొందరు ఈ ప్రమాదాన్ని చూశారు. బైకులపై ఉన్న వారు అక్కడ ఆగారు. వ్యానులో ఉన్న గాయపడిన వారికి సహాయం చేసేందుకు మరికొందరు ప్రయత్నించారు. ఇంతలో ఒక లారీ వేగంగా వచ్చింది. సహాయం చేస్తున్న వారి మీదకు అది దూసుకెళ్లింది. ఈ ఘటనలో మూడు బైకులు లారీ కింద చిక్కుకున్నాయి. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు గాయపడిన వారిలో నలుగురు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారని పోలీస్ అధికారి తెలిపారు. మరో ఎనిమిది మందికి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.